క్లుప్తంగా

వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు



విజేతలకు షీల్డ్ అందజేస్తున్న రమణమ్మ

రాపూరు : మండలంలోని కండలేరు డ్యామ్‌లో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్టు కామాక్షి మహిళా మండలి అధ్యక్షురాలు రమణమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్‌మీట్‌లో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రాపూరు, పొదలకూరు మండలాల స్థాయిలో యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో పొదలకూరుకు చెందిన జట్టు విజేతగా నిలవగా, రాపూరు మండలం కండలేరుకు చెందిన జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. శోభన్‌బాబు, మైథిలి, హరీష్‌కుమార్, వాలీబాల్ కెప్టెన్స్ జయంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న కొండమ్మ

రాపూరు: ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తున్నారని, వాటిని కాపాడుకోవాలని స్త్రీ విముక్తి సంఘం జిల్లా కార్యదర్శి కొండమ్మ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక హిందూ ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మార్చి 8న శ్రామిక మహిళల పోరాటానికి చిహ్నమని తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో అంటున్న నాయకులు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. స్త్రీ విముక్తి సంఘం కార్యదర్శి రత్నమ్మ, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సునీత, జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



గౌస్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సర్వజ్ఞ కుమార యాచేంద్ర

వెంకటగిరి రూరల్ : అనారోగ్యంతో బాధపడుతున్న గుండ్ల సముద్రం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాతగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్‌కే గౌస్‌బాషాను వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞ కుమార యాచేంద్ర ఆదివారం పరామర్శించారు. గౌస్‌బాషా కుటుంబ సభ్యులకు కొంత నగదు సాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, 4వ వార్డు కౌన్సిలర్ నారాయణ, కాలే నరసింహులు, కావేరిపాకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 9.313 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 9.313 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 600 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 160 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బాలాయపల్లి (డక్కిలి) : బాలాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి వైద్యులు సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేశారు. 70 మందికి ఉచితంగా మందులు, 60 మందికి కంటి అద్దాలు అందజేశారు. 40 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసి తిరుపతికి తరలించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఏవో కృష్ణ గల్లా, అరవింద ఆస్పత్రి సిబ్బంది జీవన్ పాల్గొన్నారు.

నేడు వేలం పాటలు

డక్కిలి : మండలంలోని దేవునివెల్లంపల్లిలో వెలిసిన స్తంభాల గిరీశ్వరయ్యస్వామి ఆలయం వద్ద వివిధ హక్కుల లీజు కోసం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆసక్తిగల వారు ఆలయంలోని కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సిద్ధం సభకు కదిలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నాయకులతో కలిసి సిద్ధం సభకు బయలుదేరిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



చిల్లకూరు : సిద్ధం మహాసభకు బయలుదేరిన వారితో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

- 50 బస్సులు, 75 కార్లు, ఇతర వాహనాలు
- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

చిల్లకూరు : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకు గూడూరు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. అన్ని మండలాల నుంచి వచ్చిన వాహనాలను గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా అద్దంకి సమీపంలోని మేదరమెట్లు వద్ద నిర్వహించిన సిద్ధం సభకు గూడూరు నియోజకవర్గం నుంచి 4 వేల మందికి పైగా వెళుతున్నట్టు తెలిపారు.

గూడూరు రూరల్ మండలం నుంచి గూడూరు పట్టణ, రూరల్‌లో వైఎస్సార్ సీపీ గూడూరు పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, కన్వీనర్ మల్లు విజయకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు యద్దల నరేంద్రరెడ్డి, ఎంపీపీ బూదరు గురవయ్య, యువజన ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు మహేంద్రరెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, వాయిగండ్ల నాగరాజు, మగ్దూం మొహీద్దీన్ పర్యవేక్షణలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

కోట మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, సీఈసీ సభ్యుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో తరలివెళ్లారు.

వాకాడు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు కొడవలూరు దామోధర్ రెడ్డి, పాపారెడ్డి రాజశేఖరరెడ్డి పర్యవేక్షణలో బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో తదరలి వెళ్లారు. చిట్టమూరు మండలం నుంచి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాయకుడు దువ్వూరు శేషురెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి సిద్ధం సభకు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

దొరవారిసత్రం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకు దొరవారిసత్రం మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు, బస్సుల్లో ఉత్సాహంగా తరలివెళ్లారు.

ఓజిలి నుంచి..

ఓజిలి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకు మండలం నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సుబ్బరావుయాదవ్, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ప్రసాద్, సర్పంచ్ ప్రభాకర్‌రాజు, రామయ్య, అనిల్‌కుమార్‌యాదవ్, కుమార్, వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట నుంచి

సూళ్లూరుపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలనుంచి 50 బస్సులు, 300 కార్లు, ఇతర వాహనాలు 50లో ఐదువేలమందికి పైగా నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఆరు మండలాల నాయకులు పర్యవేక్షించారు.

నాయుడుపేట నుంచి..

నాయుడుపేట టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో చేపట్టిన సిద్ధం సభకు నాయుడుపేట నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మీ, నాయకులు కటకం జయరామయ్య, కిషోర్ యాదవ్, కోండూరు రామకృష్ణంరాజు, దారరవి, పీ నాగార్జున, ఎస్‌సీఆర్ తదితర నాయకులు బస్సుల్లో వెళ్లారు. అలాగే వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, నాయుడుపేట జెడ్పీటీసీ కట్టా జ్యోతిరెడ్డి, కట్టా భవాని శంకర్‌రెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు.

పెళ్లకూరు నుంచి..

పెళ్లకూరు: సీఎం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకు డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పెళ్లకూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలోనాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం, వివిధ ప్రాంతాల నాయకులు ఉన్నారు.

వెంకటగిరి నియోజకవర్గం నుంచి..

వెంకటగిరి(సైదాపురం) : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకు వెంకటగిరి నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రాపూరు మండలం నుంచి 30 బస్సులు, 40 కార్లు, సైదాపురం మండలం నుంచి 7 బస్సులు, 5 కార్లు, కలువాయి నుంచి 6 బస్సులు, 5 కార్లు, డక్కిలి, బాలాయపల్లి నుంచి 11 బస్సులు, 6 కార్లు, వెంకటగిరి రూరల్ నుంచి 3 బస్సులు, 5 కార్లు, వెంకటగిరి పట్టణం నుంచి 5 బస్సులు, 10 కార్లలో 6 వేల పైగా వెళ్లారు.

ఎక్కడ చూసినా సిద్ధం చర్చలే

చిల్లకూరు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభ ప్రత్యక్ష ప్రసారాన్ని ఏరూరుకు చెందిన పలువురు ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తారని ఆశగా చూశామని, మరో సారి ప్రకటిస్తామని చెప్పడంతో కొంత నిరాశ చెందినట్టు పలువురు తెలిపారు. సీఎం జగన్ మంచి నిర్ణయాలు తీసుకుంటాడని, ఆయన మాట చెప్పాడంటే చేస్తాడంతే అంటూ ఆశా భావం వ్యక్తం చేశారు.



చిల్లకూరు: ఏరూరులో జగన్ ప్రసంగం వింటున్న యువతులు



గూడూరు రూరల్ : సిద్ధం సభకు బస్సులో బయలుదేరిన అభిమానులు



ఓజిలి: సిద్ధం సభకు వెళుతున్న వైఎస్సార్ సీపీ మండల నాయకులు



డక్కిలి : డక్కిలి నుంచి వెళుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



వెంకటగిరి రూరల్ : సిద్ధం సభకు తరలివెళ్తున్న నేతలు



పెళ్లకూరు: డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలుతున్న నేతలు

టీవీని అతుక్కుపోయిన జనం

సిద్ధం సభ లైవ్ ప్రోగామ్‌ను వీక్షించేందుకు ప్రజలు ఆదివారం మధ్యాహ్నం నుంచి టీవీలకు అతుక్కుపోయారు. సుమారుగా 1.25 నిమిషాల పాటు సాగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



నాయుడుపేటకు నుంచి సిద్ధం సభకు వెళుతున్న నాయకులు, కార్యకర్తలు



సూళ్లూరుపేట రూరల్ : సిద్ధం సభకు బయలుదేరిన నాయకులు



సైదాపురం: సిద్ధం సభకు బయలుదేరిన నేతలు



దీవీ సత్రం నుంచి సిద్ధం సభకు వెళుతున్న నాయకులు



రాపూరు నుంచి బయలుదేరిన నాయకులు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నాయుడుపేట టౌన్ : సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించడంతోపాటు మహిళల విద్య కోసం పరితపించిన మహాన్నోతురాలు సావిత్రి బాయిపూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సావిత్రి బాయిపూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం పలు సంఘల నాయకులు ఆమెకు ఆదివారం ఘనం నివాళులర్పించారు. స్థానిక బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండు వద్ద సావిత్రి బాయి, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జువ్వల పాటి మస్తాన్, పట్టణ అధ్యక్షుడు ఆవుల వినోద్, షేక్ షరీఫ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష



విద్యార్థికి గది వివరాలు తెలియజేస్తున్న ప్రిన్సిపాల్

చిల్లకూరు : మండల కేంద్రమైన చిల్లకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 5వ తరగతిలో ప్రవేశానికి 294 మంది దరఖాస్తు చేసుకోగా 263 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ మీరా సాహెబ్ తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం 195 మంది దరఖాస్తు చేసుకోగా 180 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేలా ఎంఈవో-2 రవూఫ్ తదితరులు పర్యవేక్షించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

దొరవారిసత్రం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శివరాజు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నిధులతో చేపట్టిన పనులు, భవిష్యత్‌లో చేయాల్సిన పనులపై సమీక్షించనున్నట్టు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

నేడు చేయూత చెక్కు పంపిణీ

గూడూరు రూరల్ : గూడూరు రూరల్ పరిధిలోని పొదుపు సంఘాల సభ్యులతోపాటు చేయూతకు దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం సీఆర్ రెడ్డి కల్యాణ మండపంలో చెక్కు అందజేయనున్నట్టు ఏపీఎం బుజ్జమ్మ తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఎంపీపీ బూదురు గురవయ్య, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని చేతుల మీదుగా చెక్కు అందజేస్తారని పేర్కొన్నారు.

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం



పార్వతి, పరమేశ్వరుడి గ్రామోత్సవం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

సూళ్లూరుపేట : పట్టణంలోని నాగేశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 7 గంటలకు రథాంగ హోమం చేపట్టారు. అనంతరం బాణసంచా పేలుళ్ల, కేరళ వాయిద్యాలతో గ్రామోత్సవాన్ని సోమవారం ఉదయం 8 గంటల దాకా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, గ్రూపు ఆలయాల ఈవో మమత, ఆలయ ప్రధాన పూజారి సునీల్ కుమార్ శర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం ఉదయం స్వామివారికి వసంతోత్సవం, నిత్యార్చన, మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణం, కంకణ విమోచనం చేపడతారు. తద్వారా బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కే వెంకటేశ్వర్లు, జీ భువనేశ్వరి, వీ చంద్రశేఖర్, వీ తిరుపాలమ్మ, ఓ చెంగమ్మ, ఆర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే లక్ష్యం

కోట : బీసీల సంక్షేమమే ఐక్య వేదిక లక్ష్యమని ఆ సంఘం నాయకులు తెలిపారు. కోటలో ఆదివారం బీసీ కులాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్లపల్లి గోపి, ఉపాధ్యక్షుడిగా ఇరగరాజు రవి, జనరల్ సెక్రటరీగా హరీష్, ట్రెజరర్‌గా రవికుమార్, మరో పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు

డక్కిలి, వెంకటగిరి రూరల్, కోట, చిల్లకూరు మండలాల్లో ఆదివారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు గాయపడ్డారు. వారిని 108లో ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, స్థానికులు

రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

డక్కిలి: వెంకటగిరి–రాపూరు జాతీయ రహదారిలో కందలవారిపల్లి వద్ద శనివారం రాత్రి రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. వెంకటగిరికి చెందిన ఇంతియాజ్, పొదలకూరుకు చెందిన దస్తగిరి స్నేహితులు. ఇద్దరూ మోటార్ మెకానిక్‌లుగా పని చేస్తున్నారు. వీరు శనివారం వస్తువులు కొనుగోలు చేసేందుకు నెల్లూరు వెళ్లారు. తిరిగి వెంకటగిరికి బయలుదేరారు. అదే సమయంలో డక్కిలి పంచాయతీ కందలవారిపల్లికి చెందిన శిరసనం బేటి వేణు బైక్‌లో డక్కిలికి బయలుదేరాడు. ఈ క్రమంలో కందలవారిపల్లి సమీపంలో రెండు బైక్‌లు అదుపుతప్పి ఢీకొన్నాయి. ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు అక్కడికి చేరుకుని వారిని 108లో డక్కిలి పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చౌడయ్య తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి సమీపంలోని జగనన్న కాలనీ వద్ద ఆదివారం బైక్‌ను కారు ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు.. వెంకటగిరికి చెందిన రాము బైక్‌లో జగనన్న కాలనీ వద్దకు వెళ్తున్నాడు. నెల్లూరు వేదాయపాళెంకు చెందిన సతీష్‌కుమార్ తన స్నేహితులతో కలిసి కారులో తిరుత్తణికి వెళ్తున్నారు. జగనన్న కాలనీ వద్ద కారు అదుపుతప్పి బైక్‌ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రామును స్థానికులు ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి వైద్యులు తిరుపతి ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

కోట : మండలంలోని కొక్కుపాడు వద్ద ప్రధాన రహదారిపై ఆదివారం రెండు బైక్‌లు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మనుబోలుకు చెందిన రఘురాం కొక్కుపాడులోని బంధువుల ఇంటికి బయలుదేరాడు. అదే సమయంలో వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రఘురాంను 108 సిబ్బంది కోట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరో బైక్‌లో వచ్చిన వెంకటేశ్వర్లు, కిరణ్ స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

చిల్లకూరు : తీర ప్రాంతంలోని గనుల నుంచి పరిశ్రమలకు సిలికాను తరలించే రెండు లారీలు ఆదివారం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల కథనం మేరకు.. లారీ సిలికా లోడుతో చింతవరం వైపు నుంచి వస్తోంది. పారిచెర్లవారిపాళెం వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో ఆగింది. అదే సమయంలో వెనుక వస్తున్న మరో సిలికా లారీ ముందున్న లారీని ఢీకొంది. దీంతో లారీ ముందు భాగంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు..

కనుల పండువగా ఆది దంపతుల కల్యాణం



ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వరస్వామివార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

నాయుడుపేట టౌన్ : స్థానిక స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఆది దంపతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గూడూరు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉభయదారులు పట్టువస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలాజీ గురు స్వామి, శివభక్త బృందం, ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని అఖిలాండేశ్వరి దేవి సమేత జంబుకేశ్వర స్వామి కల్యాణాన్ని ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.